జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 18-10-2025
పేజీలు : 11

# నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

### కలెక్టర్ ఎం హరిత...ఉల్లాస్ పై సమీక్ష సమావేశం



4 లో..

# డీసీసీ చీఫ్ ఎవరో..?




సిరిసిల్ల : సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్టానం దృష్టి పెట్టింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్నా మార్కెట్ కమిటీల పదవులు మినహా నామినేటెడ్ నజరానాలు, పార్టీ పదవులు లేకపోగా స్థానిక సంస్థల పదవులు కూడా లేక కాంగ్రెస్ శ్రేణులు డీలా పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపే విధంగా పార్టీ సంస్థాగతంగా కమిటీల నియామకం అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. అయితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు డీసీసీ నియామకాలు సమన్వయం చేయడం సవాల్‌గానే ఉంటుందని చర్చ జరుగుతోంది. జూలై మాసంలో గ్రామ, పట్టణ కమిటీలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు ప్రారంభించిన స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయింది తాజాగా జిల్లా కార్యవర్గాల భర్తీకి అధిష్ఠానం కసరత్తు ప్రారంభించడంతో పార్టీలోని సీనియర్ నాయకులు పదవులు వరిస్తాయనే ఆశలు పెంచుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో త్వరగా జిల్లా కార్యవర్గం పూర్తిచేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించి అధిష్ఠానానికి నివేదిక పంపించే ప్రక్రియ ముందుకు వచ్చింది. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పదవులు కూడా గౌరవంగా ఉంటుందని అనేకమంది ఆశావహులు ముందుకు వస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అధ్యక్ష పదవి కట్టబెట్టేందుకు అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### వాహనాల పెండింగ్ చలాన్లపై పోలీస్ కమిషనర్

# ప్రత్యేక దృష్టి

### పెండింగ్ చలాన్ల వసూళ్లకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు



కరీంనగర్ క్రైం,అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపడానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శుక్రవారం ప్రత్యేక దృష్టి సారించారు..

మిగతా 8లో...

# తెలంగాణ బంద్‌కు మద్దతిస్తున్నాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)

సిరిసిల్ల పట్టణంలోని శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నామని తెలియచేసారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేశామని అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగిందన్నారు

మిగతా 7లో...

### అక్రమ ఇసుక తరలిస్తే

# కఠిన చర్యలు తప్పవు

### - ఎస్సై కే. రాజు - ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**రామడుగు,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి)**



అక్రమ ఇసుక తవ్వడం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని అటువంటి వారిపై చర్యలు తప్పవని అక్రమ ఇసుక రవాణా చేపడుతున్న అక్రమార్కులకు ఎస్సై రాజు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా మండలం మోతే వాగు,వన్నారం వాగులో అక్రమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు శుక్రవారం పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.అనంతరం కేసు నమోదు.గత కొద్ది రోజులుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట మండలంలో అక్రమ ఇసుక రవాణా రాత్రిళ్ళు పెద్ద ఎత్తున నడవడంతో పలు గ్రామాలలో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని మండలంలో కొద్ది రోజుల నుండి చర్చ నడుస్తుంది.శుక్రవారం ట్రాక్టర్లను పట్టుకోవడంతో ఎస్ఐ తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శృంగేరి పీఠాధిపతి పర్యటన ప్రతిష్టాత్మకం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**



ఈ నెల 19, 20వ తేదీల్లో వేములవాడకు జగద్గురులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి పర్యటన ఏర్పాట్లపై వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆవరణలోని ఓపెన్ స్లాబ్ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం అన్ని వర్గాలను, అన్ని పక్షాలను కలుపుకొని వెళ్ళాలనే లక్ష్యంతో ముందుకు వెళు న్నామన్నారు.శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర శర్మ జగద్గుర్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా స్వాగత ఏర్పాట్లు ఉండాలని,ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేములవాడ పట్టణంతో పాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోర్టు. జగద్గుర్ రాక కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.వేములవాడ పట్టణంలోని కుల సంఘాల నాయకులను, రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మిక వేత్తలు, మహిళ సంఘాలతో చర్చించడం జరిగిందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కృషితో 150కోట్లతో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, 100ఏళ్లకు సరిపడేలా ఏర్పాట్లు చేసేందుకు ఆలయ నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు.బ్రాహ్మణోత్సమూల కోరిక మేరకు శంకర మఠంలో స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుందని, ఈ క్రమంలో శృంగేరి వేములవాడ రాక, వారి సూచనలు ఎంతో విలువైనవని ప్రస్తావించారు.19వ తేదీ సాయంత్రం 6గంటల లోపు వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్దకు చేరుకొని ఘన స్వాగతం పలకాలని తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**



వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ పిల్లలకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించడం ఎంతో ఆకట్టుకుంది. నరకాసుర వధ నాటకం ప్రత్యేక ఆకర్షణగా ఆకట్టుకుంది. అనంతరం డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామకృష్ణకాలనీలో కార్డన్ అండ్ సెర్చ్

### 117 ద్విచక్ర వాహనాలు,07 ఆటోలు స్వాధీనం




**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ తిమ్మాపూర్,ఎల్.ఎం.డి.పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణకాలనీలో శుక్రవారం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు,ఈ ఆపరేషన్లో సరైన ధృవపత్రాలు లేని 117 ద్విచక్ర వాహనాలు,07ఆటోలు మొత్తం 124 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాతీశారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.షీ టీం,టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు.సైబర్ నేరాలపై అవగాహన,మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం వాటిని అక్రమంగా రవాణా చేయడం,అమ్మకం,వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని తెలిపారు,సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేశారు,స్టేట్ హైవే ను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు,రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం తో ప్రజలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ , ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్,బిల్లా కోటేశ్వర్,ప్రదీప్ , శ్రీలత,పుల్లయ్య,సరిలాల్, ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కోడెలు దుర్వినియోగిస్తే కఠినచర్యలు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - వ్యవసాయ సాగుకు రైతులకు కోడెల పంపిణీ

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులకు ఉచిత కోడెల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయాలలో స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని, భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అన్నారు.తిప్పాపూర్ గోశాల లో రైతులకు ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నామన్నారు.రైతులకు నేరుగా కోడెలను పంపిణీ చేయడం వలన వారికి వ్యవసానికి ఉపయోగిస్తున్నారని, రైతులు కోడెలను చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.రైతులకు పంపిణీ చేసిన కోడెలను అప్పుడు అప్పుడు చెక్ చేస్తున్నామని, కోడెలను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణం చేయడం జరుగుతుందని, 40 ఎకరాల విస్తీర్ణంలో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, రాజన్నకు కోడె మొక్కులు చెల్లించే వారు పాలు మరిచిన తర్వాత కోడెలను అందజేయాలని సూచించారు.



# పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు

**జమ్మికుంట, అక్టోబర్17( ప్రజాజ్యోతి):**




కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్న అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి రోజు ఉపయోగించాలని, ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని, విధిగా పరీక్షలు చేసుకొని, మందులు ఉపయోగించాలని వారు అన్నారు. సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు, అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# 19న దసరా,దీపావళి ఉత్సవాలను విజయవంతం చేయాలి

## సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్



**గోదావరిఖని , అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**
గోదావరిఖని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ నెల 19న సాయంత్రం గం.6 నుండి నిర్వహించ తలపెట్టిన దసరా అండ్ దీపావళి ఉత్సవాలను విజయవంతం చేయాలని సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో సింగరేణి యాజమాన్యం,రామగుండం మున్సిపల్ కార్పోరేషన్,ఎన్.టి.పి.సి సౌజన్యంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ట్లు చెప్పారు.స్టేడియంలో సిని ప్రపంచాన్ని తలపించే విధంగా భారి సెట్టింగ్స్ ఏర్పాటు చేస్తున్నామని, సినీ,మిమిక్రీ స్టార్ శివారెడ్డి,సినీ నటుడు అలీ,గాయని గీతా మాధురి,జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం,గోవింద డాన్స్ గ్రూప్ వారి పాటలు,డాన్స్ లు వివిధ వినోద కార్యక్రమాలు అందరినీ అలరించేలా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ నిలుస్తున్నాయన్నారు.అనంతరం భారి రావణ దహనం కార్యక్రమం,ఆకాశాన్ని అంటుకునే విధంగా తారాజువ్వలు, బాణాసంచా ప్రదర్శన, మిరుమిట్లు గొలిపే విద్యుత్తు కాంతుల వెలుగులు,తెలంగాణ రుచుల సమ్మేళనాలు,పలు రకాల ఫుడ్ స్టాల్స్,ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్ల స్టాల్స్ ప్రత్యేక కాంఫ్ ఫైర్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.సింగరేణి ఉద్యోగులు,యూనియన్ ప్రతినిధులు,అన్ని సంఘాల నాయకులు,ఎన్.టి.పి.సి. ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు,రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సాంస్కృతిక వేడుకలను విజయవంతం చేయాలని జి ఎం కోరారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలి

## - ఎజిఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ - ఎంఈఓ రాజయ్య - టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు ప్రారంభం



**సుల్తానాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**
విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,ఎంఈఓ రాజయ్య అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతొ పాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు.ఈకా ర్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్,ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీ వ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, వ్యాయామ ఉపాధ్యాయులు పిడి ప్రణయ్, వెంకటేష్, సత్యం, శివ, స్వప్న, సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

## కలెక్టర్ ఎం హరిత...ఉల్లాస్ పై సమీక్ష సమావేశం



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ -1 (ప్రజా జ్యోతి)**
జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్)పై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ, బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వయోజనుల కోసం అక్షర వికాసం, వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని తెలిపారు. అక్షర వికాసం పుస్తకాలు 21,894 రాగా, మార్గ దర్శిని 2,190 పుస్తకాలు వచ్చాయని వెల్లడించారు. ఈ సంవత్సరం జిల్లాలో 23, 387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్ డి ఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, వయోజన విద్య శాఖ అధికారి ఆంజనేయులు, అన్ని మండలాల ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట మండల మాదిగ కుల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**కోనరావుపేట: అక్టోబర్.17(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట మండల మాదిగ కుల సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో గౌరవ అధ్యక్షులు ఎలగందుల బిక్షపతి మాదిగ జింక శ్రీనివాస్ మాదిగ అధ్యక్షులు కొమ్ము రాజశేఖర మాదిగ ఉపాధ్యక్షులు బొల్లె దేవయ్య కోశాధికారి కలికోట రవి ప్రధాన కార్యదర్శి కొమ్ము తిరుపతి కార్యదర్శిగా కలికోట చంద్రయ్య సభ్యులుగా కుమ్మరి లక్ష్మణ్ కొమ్ము లక్ష్మణ్ స్వామి దాస్ రవి ముత్యం మనోజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



# భార్యను మరువలేక.... వృద్ధులకు సహాయం

**రామడుగు,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత అలవాల విష్ణు తన వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం వెలిచాల లోని వృద్ధాశ్రమంలో భార్య మీద ఉన్న ప్రేమను మరువలేక వృద్ధులకు నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రేపటి బంద్‌ను విజయవంతం చేయాలి

## జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్

**తంగళ్ళపల్లి అక్టోబర్ 17:(ప్రజాజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా,తంగళ్ళపల్లి మండల ప్రజలు తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు రేపు జరిగే బందును అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల ,కుల సంఘాలు ,బీ సి సంఘాలు, కార్మిక సంఘాల నేతలు సహకరించాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఒక్క ప్రకటనలో కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తర్వాతనే ప్రభుత్వం ఎన్నికలకు పోవాలని ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

# బాధిత కుటుంబానికి 'చెల్మెడ' పరామర్శ



**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**
వేములవాడ వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బూర ప్రభాకర్ తల్లి బూర భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ స్వయంప్రభ, సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, సీనియర్ నాయకులు బూర బాబు, మ్యాకల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య, ముడికే కొండస్వామి, రుద్రవేని రవికుమార్ బూర ప్రదీప్, గొనెల శ్రీనివాస్, గొనెల రాజు, బూర సుమన్, బూర రాజు, బూర సుల్తాన్, సుంకరి పోచయ్య, బొల్లం సత్తయ్య, మైలారం తిరుపతి, ముడికె అంజి తదితరులు ఉన్నారు.

# తెలంగాణబంద్‌కు సంపూర్ణ మద్దతు

## న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**



ఈ నెల 18న తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు తెల్పుతున్నట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు బీసీ నాయకులు దండు వినోద్ శుక్రవారం న్యాయవాదుల మద్దతు కోరారు. దీంతో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి, మద్దతు తెలిపినట్లు గుడిసె సదానందం తెలిపారు. ఈ కార్యక్రంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, గుండ రవి, కందుల క్రాంతి కుమార్, అనిల్ కుమార్, పెంట రాజు, దివాకర్, సుధాకర్, మనోహర్, అనిల్, మధు, శ్రీకాంత్, జెట్టి శేఖర్, జనార్దన్, మల్లేష్, మహేష్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్లు కట్టించి ఇస్తాం

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**
అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని భూమిఉండి అర్హత కలిగిన వారికి ఏదైనా కారణం చేత ఇల్లు మంజూరు కాకపోతే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం బహద్దూర్ ఖాన్ పేట్ లో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గానికి 3500 ఇళ్లు నిర్మించి ఇస్తామని కరీంనగర్ నియోజక వర్గంలో ఇంకా పూర్తి కాలేదని అర్హులకు అవకాశం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు.లబ్ది దారులు ఆకుల రమ్య రవీందర్ కుటుంబసభ్యులకు నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కంరెడ్డి రాంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,గుర్రం బాపురెడ్డి,బూర్గు తిరుపతి గౌడ్,బుర్ర స్వామి గౌడ్,బుర్ర నారాయణ గౌడ్,కూర నరేష్ రెడ్డి,పల్ల ఆంజనేయులు,తప్పట్ల ఆంజనేయులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల బహుజనబందుకు సంపూర్ణ మద్దతు

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ నేతలు..**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), అక్టోబర్ 17:**
బిసి సంఘాల ఆధ్వర్యంలో 18న జరగబోయే తెలంగాణబందుకు సంపూర్ణ మద్దతునిస్తున్నామని తెలంగాణా రాజ్యాధికార పార్టీ నేతల ప్రకటించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీలు బిసిల జపంచేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీసీలకు మేలుచేసినట్లు నటించి నట్టేట ముంచిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలను హెచ్చరిస్తున్నామన్నారు. నిబద్ధతతో కూడిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన జీవోతో 42శాతం రిజర్వేషన్ తీసుకురావాలని, లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల్లో మిమ్ములను చిత్తుగాఓడించి బీసీలను గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు, వ్యాపారవేత్తలు, కాలేజీలు బందులో స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండవేణ స్వామి, కాజీపేట ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు అల్లూరి గంగారం, జిల్లా నాయకులు బోప్పు జాషువా, ఉమ్మల రాజేందర్, పోలుదాసరి రాజయ్య, న్యాతరీ రాజశేఖర్, ఇందారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలి

**కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలి**

**సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్**

**గ్రేడ్ - ఏ రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369**

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై ఐకేపీ సెంటర్ల బాధ్యులకు శిక్షణ**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ - 17 (ప్రజా జ్యోతి)**
తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ 2025- 26 ధాన్యం సేకరణపై ఐకేపీ సెంటర్ల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ ఎం. హరిత మహిళా సంఘాల బాధ్యులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో కేటాయించారని తెలిపారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం, నాణ్యత ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యం సేకరించి, కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని ఆదేశించారు. గ్రేడ్ - ఏ రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ. 500 ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు నిర్ధారించిన సన్న రకం ధాన్యానికి మాత్రమే బోనస్ అందుతుందని పేర్కొన్నారు. ప్రతి కేంద్రం లో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, రైతులకు షామియానా, నీటి సదుపాయం కల్పించాలని సూచించారు. తేమ శాతం, తాలు, తప్ప తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా సంఘాల బాధ్యులు ధాన్యం పక్కగా కొనుగోలు చేసి, ఆర్థికంగా బలపడాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ పూర్తి అయిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయాలని, అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు.కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి



**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)**
ప్రాణాపాయ స్థితి నుండి సి పి ఆర్ పద్ధతి ద్వారా వ్యక్తిని కాపాడవచ్చని ప్రతి ఒక్కరు సి పి ఆర్ పద్ధతి పై అవగాహన పెంచుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఉద్యోగులను ఆదేశించారు. కరీంనగర్ నగరంలోని నగరపాలక సంస్థ ఆవరణలో గల కళాభారతి తో శుక్రవారం రోజు సిపి ఆర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ సమక్షంలో మున్సిపల్ పలు విభాగాల అధికారులు, సిబ్బందికి సిపిఆర్ పద్ధతి పై అవగాహన కల్పించారు. ఒక వ్యక్తి హఠాత్తుగా కుప్ప కూలినప్పుడు ప్రాణాప్రాయ స్థితి నుండి రక్షించడానికి" కార్డియో పల్మనరీ రీససిటేషన్ చేయాల్సిన పద్ధతి, పాటించాల్సిన జాగ్రత్త చర్యలు మెలకువల పై జిల్లా వైద్యాధికారి , వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. పలు విభాగాలకు చెందిన అధికారులతో కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ సమక్షంలో సి పిఆర్ పద్ధతి పై మానేక్విన్ మీద మాక్ డ్రిల్ రూపంలో లైవ్ డెమోన్స్ట్రేషన్ చేశారు. ఉద్యోగులకు సిపిఆర్ టెక్నిక్ పద్ధతులను నేర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలతో మమేకమైప్రజల అవసరాలను తీర్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది కార్డియో పల్మనరీ రీససిటేషన్ పద్ధతి మెలకువలను తప్పక నేర్చుకోవాలని పిలుపు నిచ్చారు. వ్యక్తి గుండె ఆగిపోయి పడిపోయినప్పుడు సిపిఆర్ మాత్రమే రక్త ప్రసరణను తిరిగి అవయవాలకు పంపించి ప్రాణాలను రక్షించే మార్గం అన్నారు. ప్రస్తుత మన జీవనశైలితో తీసుకునే ఆహారపు అలవాట్లతో....మనకు తెలియకుండానే మనలో ఎన్నో ఆనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. మన జీవన శైలిలో మార్పులు తెచ్చుకోవాలని.... శారీరక వ్యాయామం లాంటివి అలవాటు చేసోవాలని ఉద్యోగులకు సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని.... యోగా వ్యాయామం చాలా ముఖ్యమన్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఉద్యోగుల కోసం త్వరలో ఒక వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీస్కుంటామని తెలిపారు. అధికారులు, సిబ్బంది సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ప్రాణాప్రాయ స్థితి లో వ్యక్తులను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, విద్య అధికారులు,టౌన్ ప్లానింగ్, సానిటేషన్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు




**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**
వేములవాడ శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. దీపాలు వెలిగించి, లక్ష్మి దేవిని కొలిచారు.ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి దీపావళి విశిష్టతను చాటిచెప్పారు. ప్రకృతికి ఎలాంటి నష్టం జరగకుండా దీపావళి వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, డీన్ అంజయ్య, అరుణ్ కుమార్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రజిత, యశస్విని, ప్రవలిక, హరీష్, పీఈటి సుధాకర్, మారుతి కవిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జర్నలిజం పవిత్రతకు మచ్చ తెస్తున్న నకిలీ పాత్రికేయులు

**రూ.3 వేలు - రూ. 5 వేలకే జర్నలిస్టు అవతారం**

**ఐడి కార్డుల వ్యాపారంతో జర్నలిజం విలువలు భ్రష్టు**

**జర్నలిజం ముసుగులో వ్యాపారం - సమాజంలో విలువల క్షీణతపై వొడ్యాల వేణు ఆగ్రహం**

**డబ్బు కోసం ఐడి కార్డులు జారీ చేసే దినపత్రికల యజమాన్యాలపై విమర్శలు**

**జర్నలిజం అంటే సామాజిక బాధ్యత - వ్యాపారం కాదు**

**సీనియర్ జర్నలిస్టు : వొడ్యాల వేణు స్పష్టం**



**వేములవాడ**

కనీస విద్యార్హతలు లేకుండా, జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేకుండా కేవలం రూ.3 వేలు నుండి రూ.5 వేలు చెల్లించి వివిధ దినపత్రికల యాజమాన్యాల వద్ద నుండి ఐడి కార్డులు సేకరించి "జర్నలిస్టులు"గా తిరుగుతున్నవారిపై సీనియర్ జర్నలిస్టు,ప్రజాజ్యోతి దినపత్రిక పాత్రికేయుడు వొడ్యాల వేణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ "ఇటీవలి కాలంలో జర్నలిజం అనే పవిత్ర వృత్తి విలువలు బలహీనమవుతున్నాయి. బట్టల దుకాణాలు,చికెన్ సెంటర్లు,ఎలక్ట్రీషిన్లు,ప్లంబర్లు, మెకానిక్ లు,చిన్న వ్యాపారాలు నిర్వహిస్తున్న కొందరు వ్యక్తులు తాము జర్నలిస్టులమని చెప్పుకుంటూ సమాజంలో తిరుగుతున్నారు. వీరిలో చాలామంది వార్తా విలువలేమిటో, ప్రజా సమస్యలపై రిపోర్టింగ్ ఎలా చేయాలో కూడా తెలియదు. కానీ ఐడి కార్డు బలంతో తప్పుడు ప్రభావం చూపించి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు," అని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల అసలు జర్నలిస్టులు అవమానానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు దినపత్రికల యాజమాన్యాలు కేవలం డబ్బు కోసం ఎవరు అడిగినా ఐడి కార్డులు ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా విమర్శించారు.జర్నలిజం అంటే కేవలం ఐడి కార్డు కాదు, అది ఒక సామాజిక బాధ్యత, ఒక నిబద్ధత అని ఆయన గుర్తుచేశారు. "జర్నలిజం అంటే ప్రజల సమస్యలను వెలికితీసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం. కానీ కొందరు దానిని వ్యాపారంగా మలచి, జర్నలిజం పవిత్రతను దుర్వినియోగం చేస్తున్నారు," అని వొడ్యాల వేణు అన్నారు.భవిష్యత్తులో కనీస విద్యార్హతలతో పాటు జర్నలిజంపై ప్రాథమిక అవగాహన, వార్తా సేకరణపై ప్రావీణ్యత పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఐడి కార్డులు జారీ చేయాలని పత్రికా యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, రాష్ట్ర స్థాయి పత్రికా సంఘాలు కూడా ఈ విషయంలో ముందుకు వచ్చి, నకిలీ జర్నలిస్టుల వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "జర్నలిజం అంటే సమాజానికి అద్దం. ఆ అద్దం మసకబారితే ప్రజల నమ్మకం కోల్పోతుంది. అందుకే నిజమైన పాత్రికేయులు, పత్రికా సంస్థలు కలసి జర్నలిజం గౌరవాన్ని కాపాడాలి," అని వొడ్యాల వేణు పిలుపునిచ్చారు.

# నేటి బిసీ బంద్ విజయవంతం చేయండి

**బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్**



**గోదావరిఖని , అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)**

బిసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బిజేపీ రాష్ట్ర శాఖ శనివారం ఇచ్చిన బంద్ పిలుపును విజయవంతం చేయాలని ఆ పార్టీ పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ విజ్ఞప్తి చేశారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తమ పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పదాధికారుల సమావేశం బీసీ బందుకు మద్దతుగా తీర్మానం చేసినట్లు చెప్పారు.42 శాతం రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తుందని,కేవలం ఎన్నికల కోసం హడావిడిగా లోపభూయిష్టమైన జీ ఓ నంబర్ 9ను నోటిఫికేషన్ విడుదల చేసిందని,ఈ జీవో కోర్టులో స్టే వచ్చే విదంగా వ్యహరించిందని ఆరోపించారు.కాంగ్రెస్ కుటిల నీతి బీసీల విషయంలో బట్టబయలు అయ్యిందని,బీసీ రిజర్వేషన్ అమలు అయ్యే వరకు తమ పార్టీ బీజేపీ ఉంటుందన్నారు.బీసీల హక్కుల కోసం తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలో 57శాతం బీసీ కులాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని,రాష్ట్ర మంత్రి వర్గంలో ఎంతమంది బీసీలు ఉన్నారని ప్రశ్నించారు.కేంద్రం మంత్రి వర్గంలో 27మంది బీసీ మంత్రులు ఉన్నారని,ప్రధానిని బీసీ బిడ్డను చేసిన బిజేపీ ముమ్మాటికీ బీసీ ప్రభుత్వమే అన్నారు.బీసీ రిజర్వేషన్ సాధన కోసం బీసీ సంఘాలతో కలిసి శనివారం బంద్‌ను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.విలేకరుల ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్,అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్,ఎస్ సి మోర్చా నాయకులు జక్కుల నరహరి,మచ్చ విశ్వాస్,మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్,ఐత పవన్ కుమార్, మాదరబోయిన రాకేష్,సిలివెరి అంజి,అందె రాజ్ కుమార్,జనగామ శివరాం,ఇరుగురాల శివ,బియ్యల మహేందర్,తోకల రాజు,గాదె రాజమల్లు,చెన్నూరి రమేష్,కాంపెల్లి రఘు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ బి సంధ్య

**సుల్తానాబాద్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరచాలి ప్రతిరోజు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ బి సంధ్య అన్నారు శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు అంశాలపై చర్చించిన అనంతరం 8వ వార్డు మార్కండేయ కాలనీ లోని డంపింగ్ యార్డు ను పరిశీలించి ,బయోమైనింగ్ కోసం కావల్సిన ఏర్పాట్లను త్వరితగతిన పనిని అప్పగించిన ఏజెన్సీ సాగర్ మోటార్స్ లిమిటెడ్ వారి ద్వారా పనులు వేగవంతం చేయాలని అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ తిప్పరాజు రమేష్ కు సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మేనేజర్ అలీముద్దీన్ ఏ ఈ రాజకుమార్ ఇన్చార్జి శానిటైజర్ రమేష్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



## నేడు జేఏసీ బంద్ కు బిజెపి పార్టీ పూర్తి మద్దతు



**సుల్తానాబాద్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)**

నేడు జేఏసీ బంద్ కు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇవ్వడం జరుగుతుందని బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి చౌదరి మహేందర్ పార్టీ నాయకులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలకు 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు సుల్తానాబాద్ మండలం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు యువ మోర్చా నాయకులు మహిళ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్ జిల్లా ఓ బి సి నాయకులు చిట్టవేణి సదయ్య యాదవ్, శేఖర్ మాస్టర్, కావేటి లక్ష్మణ్ యాదవ్ కారెంగుల మహేందర్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## కేవికేలో పోషణ్ వాటికా అవగాహన శిక్షణా



**రామగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :**

పోషణ్ వాటికా కేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ %-% సాగు పద్ధతులు మరియు పోషక విలువలు అంశంపై ఒకరోజు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖతో సంయుక్తంగా నిర్వహించారు. కేవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ వాటికా స్థాపనతో చిన్నారుల్లో పోషకాహార లోపం తగ్గి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలో 15 అంగన్వాడీ కేంద్రాలను నమూనా వనాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. డా. వై. వెంకన్న, డా. భాస్కర్ రావు, డా. కిరణ్ పిల్లి, డా. నవ్యలు కిచెన్ గార్డెన్ ఏర్పాటుపై, మట్టీ సంరక్షణ, వ్యర్థాల వినియోగం, కూరగాయల పోషక విలువలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు పుష్పలత, సంపాదా కుమారి, అలేఖ్యలతో పాటు 90 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**



స్థానిక కరీంనగర్ లోని వివిధ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ప్రారంభానికి ముందు వారు ప్రాంగణాలలో ఏర్పాటు చేసిన లక్ష్మీమాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పండుగ తో సమాజానికి నూతన శోభ వస్తుందని దీపాలతో విరాజిల్లుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ దీపావళి పండుగను పురస్కరించుకొని దీపాలతో చక్కగా అలంకరించాలని గృహాలను దీపాలతో అలంకరించాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించినపలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా బాణాసంచా కాల్చడం నిషేధం నృత్య ప్రదర్శన ఆలోచింపచేసింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బీసీ సంఘాల బంద్‌ను విజయవంతం చేయాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**



నేడు తలపెట్టిన బీసీ సంఘాల బంద్‌లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రతి ఒక్కరు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. బీసీల రాజ్యాధికారం, విద్యా ఉద్యోగాల కోసం బీసీ సంఘాలు కోరుతున్నాయో బీసీల పక్షాల న్యాయమైన కోరిక నెరవేరేందుకు బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌లో మంథని నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పొగాకు నిర్మూలన సమాజాన్ని ఏర్పాటుకు విద్యార్థులు పాటుపడాలి

### డాక్టర్లు శ్రీ చందన నిహారిక



**కాల్వశ్రీరాంపూర్ శ్రీరాంపూర్ (ప్రజా జ్యోతి)**
పొగాకు రహిత సమాజాన్ని తయారు చేయడానికి విద్యార్థులు పాటుపడాలని డాక్టర్ శ్రీ చందన నిహారికలు విద్యార్థులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు అత్యవసరంగా వచ్చే గుండెపోటు తదితర వ్యాధులకు అత్యవసర చికిత్స ల గురించి విద్యార్థులకు శుక్రవారం రోజున వివరించారు, ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి హెచ్ ఇ ఓ శ్రీనివాస్ ఏఎన్ఎం సరోజన ఆశ వర్కర్లు శారద భాగ్యలక్ష్మి సరోజన ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నాలుగు సెల్ ఫోన్లు అప్పగింత



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:**
కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు పోగొట్టుకున్న 4 సెల్ ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీతో కొత్తపల్లి పోలీసులు కనిపెట్టారు,శుక్రవారం బాధితులకు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ చేతులమీదుగా సెల్ ఫోన్లను అప్పగించారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని అన్నారు,ఈ పోర్టల్ ద్వారా వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు.మన వివరాలు నమోదు చేసి లాక్ చేయవచ్చని మొబైల్ దొరికిన తర్వాత అన్ లాక్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రైమ్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సురేంద్ర పాల్,సిబ్బంది పాల్గొన్నారు.

# లెవెల్-2 ఎగ్జామ్ కి శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)**
స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయస్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్, క్యాట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లెవెల్-1 లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గణితంలో 29, కెమిస్ట్రీలో 27, ఫిజిక్స్లో 6 గురు విద్యార్థులు లెవల్ 2 ఎగ్జామ్ కి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ న్యాలకొండ పద్మజా మాట్లాడుతూ లెవెల్ టు ఎగ్జామ్ కు క్వాలిఫై అయినా విద్యార్థులను అందరినీ అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. ఇలాంటి పరీక్షల వల్ల పిల్లలకు ఐక్యు లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల ఏజీఎం



ఎం.రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ విజయకృష్ణ, ఒలంపియాడ్ ఇంచార్జ్ స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ కు మద్దతిస్తున్నాం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)**
సిరిసిల్ల పట్టణంలోని శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంఘాల పెద్దలు 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని 18న ఇచ్చిన తెలంగాణ బంధుకు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇస్తున్నామని తెలియచేసారు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేశామని అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగిందన్నారు ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారని బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలని పిలుపు నిచ్చారు కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతాం న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుతున్నాం మాకు పూర్తి ఆశాభావం ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లులు వెళితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదని విమర్శించారు బీసీలకు నోటి కాడికి వచ్చిన బుక్కను లాక్కోవద్దని బిజెపి నాయకులను కోరుతున్నాని అన్నారు రాజ్యాంగంలో 50 శాతం క్యాప్ ఎక్కడా లేదని కోర్టులో సవాలు చేసిన వారు జీఓ 9 జీవోను సవాల్ చేశారు కానీ చట్టాన్ని కాదని తెలిపారు బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధి తో మేం ముందుకు పోతున్నాం బిజెపి నాయకులు కూడా ఆలోచన చేయాలని 18న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు

## పదిరిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలో ని పధిర గ్రామంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులు వడ్నాల కల్పన 2500 కుంబాల వెంకటరెడ్డి 10వేల రూపాయల చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ ఆవరణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ ,ఆది శ్రీనివాస్ కు దొమ్మాటి నరసయ్యకు సద్ది లక్ష్మారెడ్డికి మంజూరుకు సహకరించిన ందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు ఎల్లయ్య గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్కిన్సన్ వ్యాధి బాధితులకు 'డీబీఎస్' కొత్త పద్ధతిలో వైద్యం

### సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలుగోలు

**కరీంనగర్ టౌన్ 17 అక్టోబర్( ప్రజాజ్యోతి)**
మందులకు స్పందించని రోగులకు డీబీఎస్ చికిత్స అద్భుత ఫలితాలనిస్తోంది. ఇది రోగుల జీవన ప్రమాణాలను దీర్ఘకాలం పాటు మెరుగుపరుస్తుందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ రాజేష్ అలుగోలు తెలిపారు.శుక్రవారం నగరంలోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని పార్కిన్సన్ వ్యాధి వేధిస్తోందని తెలిపారు. గతంలో వృద్ధుల్లోనే కనిపించే ఈ సమస్య, ప్రస్తుతం యువతలోనూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. శరీర కదలికలను నియంత్రించే మెదడులోని భాగాలపై ఈ వ్యాధి ప్రభావం చూపుతుందన్నారు. చేతులు వణకడం, నడకలో ఇబ్బందులు, శరీరం బిగుసుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయిని తెలిపారు .వ్యాధి ప్రారంభ దశలో మందులతో నియంత్రించినప్పటికీ, కాలక్రమేణా వాటి ప్రభావం తగ్గుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శస్త్రచికిత్స ఆధారిత 'డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్' (డీబీఎస్) చికిత్స కొత్త ఆశలు రేకెత్తిస్తోందని పేర్కొన్నారు. ఈ విధానంలో మెదడులోని నిర్దిష్ట భాగాల్లో ఎలక్ట్రోడ్లను అమర్చి, ఛాతీలో అమర్చిన చిన్న పరికరానికి అనుసంధానిస్తారు. ఈ పరికరం పంపే విద్యుత్ సంకేతాలు మెదడు కార్యకలాపాలను నియంత్రిస్తాయిని చెప్పారు.ఇటీవల అందుబాటులోకి వచ్చిన 'ఎంఆర్ గైడెడ్ ఫోకస్డ్ అల్ట్రాసౌండ్' (ఎంఆర్‌జీఎఫ్‌యూఎస్) వంటి ఇతర చికిత్సా విధానాలు పరిమిత ప్రయోజనాలనే అందిస్తున్నాయని పేర్కొన్నారు. సరైన మందులు, వ్యాయామం, ఆధునిక చికిత్సలను సమన్వయం చేసుకుంటే పార్కిన్సన్ బాధితులు సాధారణ జీవితం గడపవచ్చని సూచించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# బంద్‌ను విజయవంతం చేద్దాం : బీసీల ఐక్యతను చాటుదాం

### తెలంగాణ బీసి సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్

**కొనరావుపేట: అక్టోబర్.17(ప్రజా జ్యోతి)**



రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు ఇది మన హక్కు అని తెలంగాణ రాష్టం లో 42% బీసీ రిజర్వేషన్లను రక్షించుకోవడమే ద్వేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18 న తెలంగాణ బంద్ కు ప్రతి ఒక్క బీసీ కుల సంఘాలు,వివిధ రాష్ట్ర రాజకీయ పార్టీలు ఈ బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చి బంద్ లో పాల్గొని విజయవంతం చెయలని తెలంగాణ బీసీ సంక్షేమ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు తెలంగాణ రాష్టంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో నెం.9 హైకోర్టు స్టే విధించడం, ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకోవడం బీసీల కు అత్యంత బాధాకరమైన విషయమని, పెద్ద ద్రోహమని తెలిపారు. కోర్టు లో నిలబడని జీవో తీసుకువచ్చి బీసీలను మోసం చేసిందని,మాధవరెడ్డి కేసులో సమర్ధవంతంగా వాదించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇది బీసీలను మోసం చేసే కుట్రలో భాగమని, ఆయన మండిపడ్డారు రిజర్వేషన్లకు సంబందించిన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య ధోరణి, ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ అలాగే అన్ని పార్టీలు బీసీ లకు అన్యాయం చేస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను అన్ని బీసీ కుల వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు

# యూత్ కాంగ్రెస్ కమిటీలన్నీ రద్దు

**నూతన కమిటీల నియామకానికి ప్రతి ఒక్కరు సహకరించాలి రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలి**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండా కిషోర్ రెడ్డి**

**మంథని అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):**



యువజన కాంగ్రెస్ కమిటీలన్నీ రద్దు పరుస్తున్నట్లు, నూతనంగా కమిటీలు వేయనున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, పట్టణం అధ్యక్షుడు పెంటరీ రాజు లు యూత్‌ాంగ్రెస్ సమీక్ష సమావేశం మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బండా కిషోర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్ విచ్చేసి కార్యక్రమన్నీ ఉద్దేశించి నాయకులు సాదుల శ్రీకాంత్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను రద్దు చేయడం జరిగిందన్నారు. మండల, పట్టణ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ వేయుటకు ఈ సమావేశాన్ని మంథనిలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు గత పది సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ధర్నాలు రాస్తారోకోలు, దిష్టిబొమ్మలు దహనం దీక్షలతో పాటు అనేక పార్టీ కార్యక్రమంలో పాల్గొని ఎంత విజయావతం చేసుకుంటూ ముందుకు వచ్చారని వారి యొక్క సేవలను కొనియాడుతూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం నూతన కమిటీలను ఏర్పాటుకు నిర్ణయం చేయడం జరిగిందన్నారు. గడిచిన 20 నెలల్లో మంత్రి శ్రీధర్ బాబు వేల కోట్లు నిధులు మంథని నియోజకవర్గానికి తీసుకువచ్చారని నియోజకవర్గంలో ఆసుపత్రులు, పాఠశాలలు, రోడ్లు, భవనాలు లు అన్ని కులాల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాలు, రింగ్ రోడ్లు మౌలిక సదుపాయాలను కల్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా శ్రీధర్ బాబు పనిచేస్తున్నారని తెలిపారు. శ్రీనుబాబు నిత్యం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్తలను వెన్నుతట్టి ప్రోత్సహించి ఆర్థికంగా రాజకీయంగా ముందుకు పోయే విధంగా శీనుబాబు పాటుపడుతున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయకత్వం ఏ అభ్యర్థిని నిర్ణయిస్తారో అభ్యర్థికి విజయం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అభ్యర్థి విజయానికి మద్దతుగా నిల్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలను ప్రజలకు వివరిస్తూ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రజల మన్ననలు పొంది కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ మిత్రులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోసం అవకాశాలు కల్పించడం కోసం నాయకత్వం తో మాట్లాడి అవకాశం కల్పించి వారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు. నూతన కమిటీ సంబంధించి క్లస్టర్ల వారీగా ఇంచార్జీ లను నియమించడం జరిగిందని, మండలంలో ఉన్న అన్ని గ్రామాల సీనియర్ నాయకులతో మమేకమవుతూ గ్రామాల్లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం కోసం అందరూ సహకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**



తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం తలపెట్టిన బంద్ విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ బందుకు కాంగ్రెస్ పక్షాన పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపడం జరిగిందని గుర్తు చేశారు.? కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హైకోర్టు స్టే రావడం బాధాకరమన్నారు. ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన బంద్‌కు పీసీసీ అధ్యక్షుడు సంఘీభావం తెలిపారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.

# బీసీల మెయిన్‌విలన్ బీజేపీనే

**నేటి బంద్ ను విజయవంతం చేద్దాం**

**సుడా ఛైర్మెన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)**

బీసీల పట్ల చిత్తశుద్ధి చాటుకుంది ముందు నుంచీ కాంగ్రెస్ పార్టీనే అని, కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో తీర్మానం పాస్ చేశామని నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డిశుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో కూడా ఇచ్చామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా బిజెపి నే మెయిన్ విలన్ గా మారిందని అన్నారు.. అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే లు మద్దతు తెలిపి.. కేంద్రంలో ఎంపీలు మౌనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. బీసీలకు అండగా ఉంటామని,ఇచ్చిన హామీని నెరవేరుస్తామని, బీసీ బందుకు సంపూర్ణ మద్దతు ఇచ్చి విజయవంతం చేస్తామని అన్నారు..

## బీసీ బంద్‌కు ప్రజలందరూ సహకరించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా**

**కోనరావుపేట: అక్టోబర్.17(ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బీసీ బంద్ కు ప్రజలందరూ సహకరిం చాలని కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా కోరారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని తీసుకువచ్చిన జీవోను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి లు బిల్లును ఆమోదించాలని అన్నారు.బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.నేటి తెలంగాణ బంద్ కు బీసీ సంఘాల నాయకులు, బీసీ ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలన్నారు. జనాభా ప్రకారం బీసీల కు రావాల్సిన రిజర్వేషన్ లు వచ్చే వరకు బీసీలంతా ఏకమై పోరాడాలన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రాంతి

**కోనరావుపేట: అక్టోబర్.17(ప్రజా జ్యోతి)**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి క్రాంతి అండర్ 17 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడని ప్రిన్సిపల్ ఎస్ రాజయ్య తెలిపారు. సాల్వాల క్రాంతి కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడని ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రాజయ్య, అధ్యాపకులు వర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## చోరీ కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

### వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం

**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):**




వేములవాడ రూరల్ మండల పరిధిలో గత సంవత్సరం జరిగిన మూడు దొంగతనాలకేసులో శివరాత్రి సంపత్ (36) అనే వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ వేములవాడ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ చల్లా వెంకట్రాజం తెలిపారు. గత సంవత్సరం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం, వట్టెంల గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం, ఎల్లమ్మ దేవాలయాలలో జరిగిన దొంగతనాలకు సంబంధించి కేసులు నమోదు కాగా, దర్యాప్తులో భాగంగా హుస్నాబాద్ అంకుషాపూర్ కు చెందిన శివరాత్రి సంపత్ ఇట్టి దొంగతనాలు చేశాడని అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్ఐ మారుతీ కోర్ట్ లో ఛార్జి షీట్ దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి విక్రాంత్ ఇట్టి కేసులో సాక్షుల విచారణ చేపట్టి, నిందితునికి శిక్ష పడేలా చేశారు. దీంతో నిందితుడికి ఏడాదిపై 2 నెలల 17 రోజుల జైలు శిక్ష పడినట్లు తెలిపారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడటంలో సహకరించిన కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ రమేష్ ని ఎస్ఐ వెంకట్రాజం అభినందించారు.

## రాజన్న సేవలో ఏఐసీసీ పరిశీలకులు మన్నె శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శుక్రవారం ఏఐసీసీ అబ్జర్వర్ మన్నె శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేదో ఆశీర్వచనం అందజేశారు.

## పోలీసు విధులకు ఆటకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**తంగళ్ళపల్లి అక్టోబర్ 17:(ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రోజువారి వీధుల్లో భాగంగా వెహికల్ చెకింగ్ చేస్తూండగా, ఎస్ఐ ఉపేంద్ర చారి తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తుండగా, టిజి 23, 7364 కలిగిన పల్సర్ బైకును ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తుండగా బైక్ డ్రైవర్ అల్లెపు కనకరాజు మరియు బైకుపై వెనుక కూర్చున్న అల్లెపు మల్లి అనువారు పోలీసులకు సహకరించకుండా బూతులు తిడుతూ, పోలీసువారిని చేతులతో నెట్టి వేసినారు, పోలీసుల వీధులకు ఆటంకం కలిగించి మరియు పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన పై ఇద్దరు వ్యక్తులపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకోబడునని తెలిపినారు.

## బిసి జేఏసీ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు

**శాయంపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి:** శనివారం బిసి జెసి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బందుకు బిజెపి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు అన్ని వర్గాల ప్రజలు, పాఠశాలలు, కాలేజీలు పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్యవ్యాపారసముదాయాల ప్రజలు అందరూ స్వచ్ఛం దంగా పాల్గొని బందును విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## శబరిమల పాదయాత్ర ప్రారంభం

**భీమదేవరపల్లి: అక్టోబర్ 17 ,(ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామంలో శుక్రవారం మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని ముల్కనూర్ గ్రామానికి చెందిన గురుస్వామి అప్పని నటరాజ్ నేతృత్వంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పయనమయ్యారు. యాత్ర ప్రారంభానికి ముందు కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అర్చకులఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం గంటారావాలు, స్వామి శరణం ఘోషల మధ్య భక్తులు పాదయాత్రను ఆరంభించారు. ఈ సందర్భంగా గురుస్వామి నటరాజ్ మాట్లాడుతూ, “ఇది నాకు 19వ మాలధారణ, అలాగే నాలుగోసారి పాదయాత్ర చేయడం జరుగుతోంది. ప్రతి సారి అయ్యప్ప స్వామి కరుణతో భక్తులందరితో కలిసి ఈ యాత్ర చేయడం నా అదృష్టం అని చెప్పారు. భక్తి మార్గంలో కష్టసుఖాలను తట్టుకుని స్వామి సన్నిధికి చేరుకోవడమే లక్ష్యమని తెలిపారు. కొత్తకొండ నుండి బయలుదేరిన ఈ మహా పాదయాత్ర, సిద్ధిపేట పట్టణంలో అఖిల భారత అయ్యప్ప శబరిమల మహా పాదయాత్ర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో కలసి కొనసాగనుంది. 27న కేరళ రాష్ట్రంలోని పవిత్ర శబరిమల అయ్యప్ప ఆలయానికి చేరుకుంటానని తెలిపారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

**- కోనరావుపేటలో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన - తహసీల్దార్ కు వినతి పత్రం**




**కోనరావుపేట: అక్టోబర్.17(ప్రజా జ్యోతి)** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎనగందుల బిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బిక్షపతి మాట్లాడుతూ,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై దాడి హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్ష పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని, అందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామిక వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దాడి దేశ ప్రజలందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్, నాయకులు జింక శ్రీనివాస్, కలకోట రవి,చంద్రయ్య, రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పెండింగ్ చలాన్లపై పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి

**పెండింగ్ చలాన్ల వసూళ్లకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు**



**కరీంనగర్ క్రైం,అక్టోబర్ 17,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపడానికి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శుక్రవారం ప్రత్యేక దృష్టి సారించారు.మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలును మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశిస్తూ పెండింగ్‌లో ఉన్న చలాన్ల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ కమీషనరేట్ వ్యాప్తంగా ఇప్పటికే టాప్ 301 మంది వాహనాల ఉల్లంఘనదారులు వారి జరిమానాలు రూ 64,39,715 ఉన్నాయన్నారు,వీరిలో 100 అంతకంటే ఎక్కువగా పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 60గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం రూ.21,83,875,50 ఉండగా 100 వరకు పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 241గా గుర్తించగా వాటి పై జరిమానా రూ.42,55,840,ఉన్నాయన్నారు,టాప్ 301 మంది ఉల్లంఘనదారుల మొత్తంగా వారి జరిమానాలు రూ.64,39,715 పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు,వీరందరూ ఒక్కొక్కరు తమ వాహనాలపై 50 అంతకంటే ఎక్కువ పెండింగ్ చలాన్లను కలిగి ఉండడం ఆశ్చర్యకరం అన్నారు.పెండింగ్ చలాన్లను వసూలు చేసేందుకు కమీషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు తక్షణమే రంగంలోకి దిగాలని ఆదేశించినట్లు తెలిపారు,కమిషనరేట్ పరిధిలో పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు, వాహనదారులు లేకుండా చూడాలని ఈ విషయంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ లక్ష్యాన్ని సాధించడానికి యంత్రాంగం కృషి చేయాలని కోరారు.పెండింగ్ చలాన్లు కలిగిన వాహనదారులు వాటిని తక్షణమే చెల్లించాలని,పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు,

# భర్త వేధింపులు తాలలేకనే హత్య

**-పెద్దపెండ్యాల ఘటనపై వివరాలు వెల్లడించిన కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**



**ఎల్కతుర్తి, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** మద్యం తాగి వచ్చి భర్త చేసే వేధింపులు తట్టుకోలేకనే భర్తను చున్నీతో ఉరి వేసి హత్య చేసినట్లు భార్య అంగీకరించందని కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో జరిగిన హత్య కేసు వివరాలను శుక్రవారం ధర్మసాగర్ పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి వివరించారు. పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు అశోక్ (35) అనే వ్యక్తి చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన యాదలక్ష్మి అనే మహిళను 2013లో ప్రేమ వివాహము చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉండగా ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. కాగా భర్త అశోక్ టీ హోటల్లో పని చేస్తూ భార్య పై అనుమానంతో వేధింపులకు గురి చేసేవాడు. గురువారం మద్యం తాగి వచ్చి భార్యతో గొడువపడ్డాడు. వేధింపులు తట్టుకోలేక భార్య ఆయిన యాదలక్ష్మి భర్త మద్యం మత్తులో ఉండగానే చంపాలని ప్రణాళిక వేసి చున్నీతో మెడకు ఉరివేసి చంపినట్లు తెలిపారు. కాగా పరారీ లో ఉన్న యాదలక్ష్మి శుక్రవారం రాంపూర్ శివారు లోని కపిల్ వెంచర్ పరిసరాలలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కాగా అశోక్ మృతదేహానికి పోస్ట్ మార్టం జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. యాదలక్ష్మి ని కోర్టు ముందు హాజరుపర్చనున్నట్లు తెలిపారు. కాగా తల్లిదండ్రులకు దూరమైన నలుగురు పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారికి అప్పగించనున్నట్లు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రావు, ఎస్సై లు జానీ పాషా, నర్సింగరావు, సిబ్బంది పాల్గొన్నారు.